


# రూ.100కే సూపర్ హిట్ సినిమా చూసేయండి.. ఎక్కడంటే?

బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ ఇటీవల సితారే జమీన్ పర్ అంటూ అభిమానులను పలకరించాడు. ఈ సినిమాకు ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా.. అమిర్ ఖాన్ నిర్మించారు. గతనెల 20న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. గతంలో విడుదలైన అమిర్ ఖాన్ చిత్రం తారే జమీన్ పర్ మూవీకి సీక్వెల్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.


**ఓటీటీఇచ్చేది లేదన్న అమిర్..**

అయితే ఈ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయబోనని అమిర్ ఖాన్ ఇప్పటికే ప్రకటించారు. అయితే తాను ముందుగానే ప్రకటించినట్లు యూట్యూబ్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ విషయాన్ని అమీర్ ఖాన్ అధికారికంగా ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రూ. 100 చెల్లించి ఈ సినిమాను చూడవచ్చని తెలిపారు. ఈ చిత్రం ఆమిర్ ఖాన్ అధికారిక యూట్యూబ్ ఛానల్.. ఆమిర్ ఖాన్ టాకీస్: జనతా కా థియేటర్‌లో రూ. 100కు అందుబాటులో ఉండనుంది.సునీల్ శెట్టి ప్రస్తుతం అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో స్ట్రీమ్ అవుతున్న 'హంటర్ 2'లో కనిపిస్తున్నారు. ఇందులో ఆయన కిడ్నాప్‌నకు గురైన తన కూతురిని రక్షించుకునే ఏసీపీ విక్రమ్‌సిన్హా పాత్రలో నటిస్తున్నారు.

# ఇంకా 29 రోజులే ఉన్నాయి.. భారీ అప్‌డేట్స్

రాబోతున్నాయంటూ అప్డేట్ ఇచ్చిన మేకర్స్
ఇంకా 29 రోజులే ఉన్నాయి.. భారీ అప్‌డేట్స్ రాబోతున్నాయంటూ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

మాస్ మహారాజా రవితేజ లేటెస్ట్ మాస్ ఎంటర్‌టైనింగ్ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరకు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో డ్యాన్సింగ్ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్‌గా నటిస్తుండగా.. నవీన్ చంద్ర కీ రోల్ పోషిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ సినిమా ఆగస్టు 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. దీంతో షూటింగ్ పనుల్లో జోరు పెంచారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే తాజాగా సెట్స్ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ''మాస్ జాతర' కోసం రవితేజ డబ్బింగ్ ప్రారంభమైంది.. కేవలం 29 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి.. ఆగస్టు 1వ వారం నుండి భారీ అప్‌డేట్‌లు లోడ్ అవుతున్నాయి' అంటూ రవితేజ డబ్బింగ్ చెప్తున్న ఫొటోను షేర్ చేశారు చిత్ర బృందం.





# డైరెక్టర్‌కు ట్రాన్స్ లేటర్‌గా నిత్యామీనన్.. స్టేజ్‌పై నవ్వులే నవ్వులు!

**కోలీవుడ్ హీరో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా నటిస్తోన్న తాజా చిత్రం 'సార్ మేడమ్'. రూరల్ రొమాంటిక్ లవ్ స్టోరీగా వస్తోన్న ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నిత్యామీనన్, విజయ్ సేతుపతి భార్య, భర్తలుగా నటించారు.**

ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఆగస్టు 1న థియేటర్లలో సందడి చేయనుంది. దీంతో మూవీ ప్రమోషన్స్ జోరు పెంచారు మేకర్స్. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విజయ్ సేతుపతితో పాటు నిత్యామీనన్, డైరెక్టర్ పాండిరాజ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిత్యామీనన్ తెలుగు ట్రాన్స్‌లేట్ చేసి అభిమానులను ఆకట్టుకుంది. డైరెక్టర్ పాండిరాజ్ తమిళంలో మాట్లాడగా.. ఆ వ్యాఖ్యలను తెలుగులోకి ట్రాన్స్ లేట్ చేసింది. 'సార్ మేడమ్ సినిమా చాలా మంచి లవ్ స్టోరీ.. భార్య, భర్తల మధ్య జరిగే గొడవ.. కానీ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ చాలా బాగా నటించారు.. వీళ్ల కన్నా బెటర్‌గా ఎవరూ చేయలేరు.. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్' అంటూ డైరెక్టర్ పాండిరాజ్ మాటలకు ట్రాన్స్‌లేటర్‌గా నిత్యామీనన్ అందరికీ నవ్వులు తెప్పించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. ఈ సినిమాలో యోగి బాబు కీలక పాత్ర పోషించారు.



# చిలుకతో అక్కడ కరిపించుకున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్.. వైరల్‌గా మారిన క్యూట్ వీడియో

యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ 'సవ్యసాచి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో హిట్ అందుకుని ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఇక ఇటీవల ఈ అమ్మడు భారీ ప్రాజెక్ట్ 'హరి హర వీరమల్లు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఇందులో అర్జున్ రాంపాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించారు. భారీ అంచనాల మధ్య ఈ పీరియాడికల్ మూవీ జులై 24న థియేటర్స్‌లో విడుదలై మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

ఇదిలా ఉంటే.. తాజాగా, నిధి అగర్వాల్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో నిధి పాప ఓ సినిమా షూటింగ్‌లో చిలుకతో ఆడుకుంటోంది. దాన్ని చేతిపై నిల్చొబెట్టుకుని మాట్లాడుతూ కనిపించింది. అది పైకి ఎక్కుతూ చేతులను కరుస్తుండగా.. ఈ అమ్మడు చాలా భయపడిపోయింది. దీంతో పక్కనే ఉన్న వ్యక్తి దానిని తీసుకోవడం కాస్త రిలాక్స్ అయింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. అది చూసిన నెటిజన్లు క్యూట్ నిధి పాప అని కామెంట్లు చేస్తున్నారు. కాగా, నిధి సినిమాల విషయానికొస్తే.. 'ది రాజా సాబ్' హారర్ కామెడీ చిత్రంలో నటిస్తోంది. ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తుండగా.. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఈ మూవీ భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న థియేటర్స్‌లోకి రాబోతుంది.

# నైసాని చూస్తుంటే గర్వంగా ఉంది: వీడియో షేర్ చేసిన కాజోల్



తన కుమార్తె నైసా ను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు అజయ్ దేవ్‌గణ్ , కాజోల్ . నైసా గ్రాడ్యుయేషన్ డే వేడుకకు హాజరైన వారు ఓ వీడియో షేర్ చేశారు. ''చాలా ప్రత్యేకమైన సందర్భం. గర్వంగా ఉంది. ఎమోషనల్'' అని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్‌లోని విశ్వవిద్యాలయం నుంచి ఇంటర్నేషనల్ హాస్పిటాలిటీలో బీబీఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) డిగ్రీ పట్టా పొందింది.

22 ఏళ్ల నైసా సినిమా ఇండస్ట్రీలోకి వచ్చే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరగ్గా.. కాజోల్ ఖండించారు. నైసా చదువులో చురుకు. ఆటలూ ఇష్టమే. ఖాళీ సమయంలో విహార యాత్రలకు వెళుతుంటుంది. ఆమెకు ఓ తమ్ముడు ఉన్నాడు. అజయ్ దేవ్‌గణ్ సినిమాల విషయానికొస్తే.. ఆయన హీరోగా నటించిన కామెడీ మూవీ 'సన్నాఫ్ సర్దార్ 2' ఆగస్టు 1 విడుదల కానుంది. కాజోల్ నటించిన లేటెస్ట్ మూవీ 'సర్‌జమీన్' ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

**RNI NO : TELTEL/2023/89146** Email: shenarthimedia@gmail.com. Phone No: **9391343644. Web: shenarthimedia.in, Epaper:epaper.shenarthimedia.in**